# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సంచిక : 376 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 7-3 -2025 | వెల : .రూ. 5.00

## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

# ఎస్సీ వర్గీకరణకు సర్కార్ సై

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలి
- సచివాలయంలో కొనసాగిన భేటీ
- ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సీఎం ఆదేశం



హైదరాబాద్,మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు -మిగతా 2 లో



## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

- బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం
- బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం
- మీడియాతో కేంద్రమంత్రి నిర్మలసీతారామన్

విశాఖపట్నం, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు -మిగతా 2 లో

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు



- ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సీఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
- మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా -మిగతా 2 లో



## బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

- బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి -మిగతా 2 లో



## ఎస్ఎల్‌బీసీ ఘటనపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

- ప్రమాదం గురించి పట్టించుకోలేదు
- కమీషన్ల కోసమే పనులు
- మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు

హైదరాబాద్,మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. -మిగతా 2 లో



## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయకారి ఒప్పందం

- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు
- కాంగ్రెస్ మంత్రుల ఘాటు విమర్శలు


హైదరాబాద్ మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎమ్మెల్సీ కాంగ్రెస్ ను ఓడించేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేసిందని తెలంగాణ ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు -మిగతా 2 లో



## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఊరట

- మూడు కేసుల్లో నిర్దోషిగా తేల్చిన కోర్టు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మూడు కేసుల్లో రాజా సింగ్‌ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. గతంలో విద్వేషపూరిత ప్రసంగం, ఎన్నికల ర్యాలీ, శ్రీరామ నవమి ర్యాలీ అనుమతి ఉల్లంఘనకు సంబంధించిన మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను విచారించిన నాంపల్లిలోని ప్రత్యేక కోర్టు బీజేపీ శాసనసభ్యుడు టి. రాజా సింగ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. -మిగతా 3 లో



## సొరంగంలో నుంచి దుర్గంధం

- కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్
- కార్మికుల జాడ కోసం కొనసాగుతున్న సహాయక చర్యలు
- టన్నెల్‌లోకి సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- సొరంగంలో నుంచి దుర్గంధం
- మట్టి పనులకు ఆటంకం
- ప్రమాద ప్రదేశానికి రోబోలను పంపే యత్నం

మహబూబ్‌నగర్ మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికుల ఆచూకీ కోసం కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పిస్తున్నారు. ప్రమాదం జరిగి 13 రోజులైనా కార్మికుల జాడ తెలియడం లేదు. రెస్క్యూ టీంలు ప్రాణాలకు తెగించి పని చేస్తున్నాయి. కార్మికుల కోసం చేయని ప్రయత్నాలంటూ లేవు. -మిగతా 2 లో

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

(మొదటి తరువాయి)

జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ

విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..

ఖీ।జీట ంబెనీ: ÷ుతిసబీపజ్గీ÷జీ: శ్రీవారి భక్తులకు శు భవార్త.. అన్నప్రసాదం మెనూలో అదనంగా చేరిన గారె.. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

(మొదటి తరువాయి)

బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

# బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయకారి ఒప్పందం

(మొదటి తరువాయి)

విమర్శించారు. ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లోఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పని చేశాయని బిఆర్ఎస్ బలం అంతా పెట్టి బిజెపికి సపోర్ట్ చేసిందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చానన్నారు. తాము బిజెపికి ఎన్నో గిఫ్టులు ఇచ్చామని, త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి భాజపా, భారాస కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా, భారాస రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'అభ్యర్థిని పెట్టకుండా భాజపాతో కలిసి భారాస కుమ్మకయ్యిందని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే అని తేలిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటామని అన్నారు. ఇదిలావుంటే అంబర్‌పేటలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. నియోజకవర్గంలో బాగ్ అంబర్‌పేట, నల్లకుంట, బర్కత్‌పురా ప్రాంతాల్లో రూ.4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కాంగ్రెస్ సీనియర్ నేత వి హెచ్, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి పలువురు నేతలు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు?బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వసం జరిగిందని అన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కిషన్ రెడ్డి అడ్డొస్తున్నారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఊరట

(మొదటి తరువాయి)

మంగళ్‌హాట్, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై 2022లో పోలీసులు పీడీ యాక్ట్ పెట్టారు. 2022 ఫిబ్రవరి 19న మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు ఆధారంగా పీడీ యాక్ట్ ప్రయోగించారు. అరెస్టు చేసి, చర్లపల్లి జైలుకు తరలించారు. రాష్ట్రంలోనే తొలిసారి ఒక ఎమ్మెల్యేపై పీడీ యాక్ట్ ప్రయోగించడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. మతపరమైన కామెంట్లు చేశారనే ఆరోపణలతో రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ టైమ్?లో 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇవ్వలేదని,



సుప్రీంకోర్టు గైడ్?లైన్స్ పాటించలేదని రాజాసింగ్ రిమాండ్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. రాజాసింగ్ రిమాండ్ రిజెక్ట్ కావడంతో పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకున్నారు. ఆయనపై లోగడ నమోదైన కేసులను కొత్తగా పరిశీలించారు. పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు అనుకూలంగా మంగళ్‌హాట్, షాహినాయత్ గంజ్ స్టేషన్లలో నమోదైన కేసులు గుర్తించారు. తాజాగా ఈ కేసుల్లో రాజా సింగ్ నిర్దోషిగా తేలారు.

# ఎస్సీ వర్గీకరణకు సర్కార్ సై..

(మొదటి తరువాయి)

దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించార

# ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

(మొదటి తరువాయి)


గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

# సొరంగంలో నుంచి దుర్గంధం

(మొదటి తరువాయి)

సిబ్బందికి రోజుకో సమస్య ఎదురవుతోంది. లోపల శానిటేషన్ సమస్య తలెత్తుతోంది. ఊట నీరు, మట్టి పేరుకు పోయి ప్రమాద స్థలం కాంక్రీట్‌గా మారింది. దీంతో మట్టిని వెలికి తీయడం కష్టంగా మారింది. టీబీఎం మిషన్ దగ్గర సొరంగం కూలుతుందనే భయాందోళన నెలకొంది. అందుకే ప్రభుత్వం రోబో టెక్నాలజీతో కార్మికులను రక్షించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎన్‌వీ రోబో టెక్నాలజీ బృందాలను సొరంగంలోకి పంపి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఏ పనికి ఎటువంటి రోబో వాడాలో నిషితంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే రోబోలు రంగంలోకి దిగుతాయి. ఐటీ నిపుణుల బృందంతో టన్నెల్‌లోకి వెళ్లిన సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అక్కడి పరిస్థితులను పరిశీలించి కార్మికులను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నాయి. పరిస్థితులను ఎప్పటికప్పుడూ గమనిస్తూ సహాయక బృందాలకు దిశానిర్దేశం చేస్తున్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పర్యవేక్షణలో నిర్విరామంగా పనులు సాగుతున్నాయి. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుంచి ప్రత్యేకంగా క్యాడవర్ డాగ్స్‌ను రప్పిస్తున్నట్టు అరవింద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం టన్నెల్ వద్ద జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఐటీ నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనిక అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

## తెలుగు పంచాంగం 7/3/2025,శుక్రవారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:33
సూర్యాస్తమయం: సాయంత్రం 6:20
చంద్రోదయం: మధ్యాహ్నం 12:11
చంద్రాస్తమయం: రాత్రి 2:02 (మార్చి 8)
తిథి:
అష్టమి: మార్చి 6 ఉదయం 10:51 నుండి మార్చి 7 ఉదయం 9:18 వరకు
నవమి: మార్చి 7 ఉదయం 9:18 నుండి మార్చి 8 ఉదయం 8:16 వరకు
నక్షత్రం:
మృగశిర: మార్చి 7 అర్ధరాత్రి 12:05 నుండి మార్చి 7 రాత్రి 11:32 వరకు
ఆరుద్ర: మార్చి 7 రాత్రి 11:32 నుండి మార్చి 8 రాత్రి 11:28 వరకు
శుభ సమయాలు:
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 నుండి 12:42 వరకు
అమృతకాలం: మధ్యాహ్నం 2:56 నుండి సాయంత్రం 4:30 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 10:58 నుండి మధ్యాహ్నం 12:27 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:23 నుండి సాయంత్రం 4:52 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:55 నుండి 9:42 వరకు, మధ్యాహ్నం 12:50 నుండి 1:37 వరకు
వర్జ్యం: ఉదయం 5:33 నుండి 7:07 వరకు

## బొడ్రాయి పండుగలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**షాద్ నగర్, మార్చి6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలికట్ట గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, గ్రామస్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, బీజేపీ నాయకులను అందే బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి, వంశీ, ప్రశాంత్ ముదిరాజ్, రవి నాయక్ లను సత్కరించి, అభినందనలు తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలో సంభ్రమశోభిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని సత్కరించిన తల్లోజు ఆచారి



**హైదరాబాద్, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్-నిజామాబాద్-అదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి సి. అంజిరెడ్డికి,కరీంనగర్-నిజామాబాద్-మెదక్-అదిలాబాద్ శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన మాల్క కొమరయ్య లను అభినందనలు తెలియజేస్తూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తదుపరి ప్రభుత్వం బీజేపీదే అని స్పష్టం చేశారు.

## గంప ప్రవీణ్ హత్య ఎంతో దారుణం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి**



**షాద్ నగర్, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేశంపేట మండల కేంద్రానికి చెందిన తెలుగు విద్యార్థి గంప ప్రవీణ్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్తే అక్కడ దుండగులు ప్రవీణ్ ను అత్యంత పాషాహికంగా గన్ తో కాల్చి చంపారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవితంపై ఎన్నో ఆశలతో ఉన్నత చదువులు చదువుకొని తన గ్రామాన్ని కుటుంబాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో యువత విదేశాలకు ఉన్నత చదువుల కోసం వెళితే అక్కడ తెలుగు విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని ఆవేదన చెందారు. ప్రపంచంలోనే అత్యంత పేరుగాంచిన అమెరికాలో విద్యార్థులకు రక్షణ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గంప ప్రవీణ్ మృతి పట్ల తీవ్రంగా స్పందించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం తరపున గంప ప్రవీణ్ మృతదేహాన్ని రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చూసుకుంటున్నామని, భారత రాయబార సంస్థ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలిపారు..

## పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21 వేల రూపాయలతో పాటు పట్టు చీర కానుక



**కడ్తాల్,మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లాలోనే పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ ఏదైనా ఉందంటే అది కడ్తాల్ మండలంలోని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 22 వేల రూపాయలతో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెడ్య దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు సక్రి ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు రవి రాజా శ్రీను గోపాల్ రాజశేఖర్ గోపాల్ బిక్కు మల్లేష్ హిరా రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**శంషాబాద్, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శంషాబాద్ మల్లిక కన్వెన్షన్ హాల్ లో షాద్ నగర్ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వన్నాడా లావణ్య ప్రకాష్ గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**-ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**
**-పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ఎస్-2023 అమలు**



**వనపర్తి,మార్చి06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ గురువారం సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఇతర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును విద్యార్థులు హాజరు తదితర అంశాలను పరీక్షకేంద్రాల నిర్వహకులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా పోలీసు ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆల వారి పెళ్లికి హాజరైన మాజీమంత్రి, మాజీ ఎంపీ





**వనపర్తి,మార్చి 06( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గురువారం హైదరాబాదులో శంషాబాద్ దగ్గర జి.యం.ర్ కన్వెన్షన్ హాల్ లో దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె ప్రీతి రెడ్డి,భరత్ చంద్రా రెడ్డి వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితోపాటు కానాయపల్లి మాజీ సర్పంచ్ యాదయ్యా సాగర్,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు టి అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పాపిశెట్టి రామును సత్కరించిన టీఎస్ఎస్ఓ నాయకులు



**ఆమనగల్, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మునిసిపాలిటీ పరిధిలో పేదలు, బీదలు, విద్యార్థులు, వృద్ధులు, వితంతువుల కోసం విశేష సేవలందిస్తున్న పాపిశెట్టి రాము సేవలకు గుర్తింపుగా ఘన సత్కారం అందుకున్నారు. టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్ మరియు తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభుశంకర్ ఆయనను శాలువాతో సత్కరించారు.పాపిశెట్టి రాము వంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తారని మరియు వారి సేవలను ప్రోత్సహించాలని సమావేశంలో పాల్గొన్న వ్యక్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర కన్వీనర్ మీసాల వంశీ, బుల్స్ మహేష్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బస్ పాసుల పంపిణీ



**మంచాల, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల గ్రామంలోని వికలాంగులకు ఆర్థిక సహాయంతో బస్ పాసుల రెన్యువల్ చేయడం ద్వారా సమాజానికి సేవను అందించిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణ ఆర్టీసీ అధికారి అంజయ్య అభ్యర్థన మేరకు, తాళ్లవల్లిగూడ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ డా. ఎస్.కె. బిక్షపతి ఆర్థిక సహాయంతో సుమారు వంద మంది వికలాంగులకు బస్సు పాసులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మంచాల మండల నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు అశ్వల బాల్ రాజ్ వికలాంగులకు పాసులను అందజేశారు. హైదరాబాద్ టు డిపో ఆర్టీసీ అధికారి అంజయ్య, వికలాంగుల స్కూల్ టీచర్ స్వాతి, అలాగే చీర రమేష్, మాదం యాదయ్య, ఆవ వెంకటేష్, ఏర్పుల నరసింహ, ఆవ బీరప్ప, ఏర్పుల భాష, బెల్లం పెల్లి బుచ్చిరెడ్డి, రావుల శ్రీశైలం, గడ్డం బాలమ్మ, గ్యార యాదమ్మ, బైండ్ల లక్ష్మమ్మ, కొల్లోజు కుమార్, గడ్డం గౌరమ్మ, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో బీజేపీ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆచారి



**కల్వకుర్తి, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీజేపీ రాష్ట్రంలో ముగిసిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకోవడంతో కల్వకుర్తి పట్టణంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్టీ విజయదుందుభి మోగించిందని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా కల్వకుర్తి పట్టణానికి విచ్చేసి, బస్ డిపో వద్ద బాణాసంచాలు పేల్చి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా వంటి పథకాలు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టలేకపోయాయని ఘాటుగా విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌పై తీవ్ర నిరాశతో ఉన్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క స్థానమూ దక్కకపోవడం ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సంబరాల్లో బీజేపీ కార్యకర్తలు స్వీట్లు పంచుతూ, పార్టీ విజయాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ విజయోత్సవం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## అంతుచిక్కని వ్యాధితో 13 మంది మృతి



**ఛత్తీస్‌గఢ్, మార్చ్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలోఅంతుచిక్కని వ్యాధి కారణంగా సుక్మా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్రమత్తమైన అధికారులు గ్రామంలోని 80 మంది బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న చిన్న గ్రామం ధనికొర్తలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలో దాదాపు ప్రతి ఇల్లూ ఈ వ్యాధికి ప్రభావితమైంది. ఈవ్యాధి కారణంగా ఇప్పటి వరకూ 13మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి ఖచ్చితమైన కారణం మాత్రం తెలియరాలేదు. బాధితులంతా వారి మరణానికి ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి, ని రంతర దగ్గుతో బాధపడినట్లు తెలిసింది. అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 80మంది స్థానికుల బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ అంతుచిక్కని వ్యాధితో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే సుక్మా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కపిల్ దేవ్ కశ్మప్ మాత్రం.. ఈ మధ్య కాలంలో ఐదు మరణాలే నమోదైనట్లు చెప్పారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో జిల్లా ఆసుపత్రిలో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు తెలిపారు. మరో ఇద్దరి మరణాలకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు.

## దగ్ధమైన గడ్డివాములను పరిశీలించిన బి.ఆర్.ఎస్ బృందం





**వనపర్తి,మార్చి 6 (నీలగిరి ప్రెస్):**
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు 5వవార్డ్, వస్యతాండ నందు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త,జరపులతిరుపతి నాయక్కు సంబంధించిన రెండు గడ్డి వాములు కందిపొట్టు వాము అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయినాయి ఇట్టి గడ్డి వాములను బి.ఆర్.ఎస్ పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద గిరిజన రైతు అయిన తిరుపతి నాయక్ దాదాపు 80 వేల రూపాయల నష్టం జరిగిందని ఇది దురదృష్టకరం అని అన్నారు.ప్రభుత్వం విచారణ చేసి బాధితున్నీ ఆదుకోవాలని కోరారు, తక్షణ సహాయంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్స్ వసంత శ్రీనివాసులు,శాంతి రమేష్ నాయక్ బాదితునికి ఐదు వేల రూపాయలు అందించారు. పరిశీలించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఎస్.టి.సెల్ వైస్ ప్రెసిడెంట్ రాజు నాయక్,గోపాల్ నాయక్, పూల్య నాయక్,మన్నే నాయక్, ఖండేనాయక్, తారకమ్మ,మారగోని,శివ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తున్నాం

**న్యూఢిల్లీ,మార్చ్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. ఈ అంశంపై భారత్ తాజాగా స్పందించింది. భద్రతాలోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తూ.. గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'విదేశాంగ మంత్రి జైశంకర్ యూకే పర్యటనలో చోటు చేసుకున్న భద్రతా ఉల్లంఘన ఫుటేజీని మేం చూశాము. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం త్రీవంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది. కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాథమ్ హౌస్ లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.


## 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినేట్ ఆమోదం

**–హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి...**

DEPUTY COLLECTORS' ASSOCIATION
DCA
सत्यमेव जयते
TELANGANA
State Civil Services

**హైదరాబాద్, మార్చ్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రెవెన్యూ శాఖలో నూతన అధ్యాయం మొదలైందని డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను ఏర్పాటు చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినేట్ లో ఈ పోస్టులకు ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, మిగతా మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వరకు మాత్రమే పోస్టులు ఉండేవని తెలిపారు. దీంతో ఆ పై కేడర్‌లో పని చేసే అవకాశం లేకుండా ఉండేది. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి డిప్యూటీ కలెక్టర్ సంఘం తరుపున తీసుకెళ్లి సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టుల ప్రాధాన్యత గురించి వివరించినట్టుగా చెప్పారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు రాష్ట్రంలో 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. క్యాబినేట్ ఆమోదంతో ఈ ప్రక్రియ పరిపూర్తి అయిందన్నారు. ఇది రెవెన్యూ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## నాగర్ కర్నూల్‌లో బీజేపీ శ్రేణుల విజయోత్సవ ర్యాలీ



**నాగర్ కర్నూల్, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తెలంగాణ రాష్ట్రంలో ముగిసిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మల్క కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయాన్ని సాధించడంతో, నాగర్ కర్నూల్ బస్టాండ్ కూడలిలో బీజేపీ, తపస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా దూంధాం, మిఠాయిల పంపిణీతో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు డి. రాజిరెడ్డి, నాయకులు మిడిదొడ్డి నాగరాజు పాల్గొన్నారు. ప్రసంగంలో వారు, తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రజల మద్దతు కోల్పోయాయని, బీజేపీకి ప్రజలు విశేష ఆదరణ చూపిస్తున్నారని పేర్కొన్నారు. మల్క కొమురయ్య ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా చరిత్ర సృష్టించగా, చిన్నమైల్ అంజిరెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాము, జిల్లా అధికార ప్రతినిధి శ్రీశైలం, టౌన్ జనరల్ సెక్రటరీ చెవ్వ ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవ్వ ప్రమోద్ కుమార్ జన్మదిన వేడుకలు కూడా నిర్వహించారు. ఈ విజయోత్సవం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రానున్న ఎన్నికల్లో ఇదే జోష్‌తో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# నగర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి...**

**- నగర ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ...**

**- అంబర్పేట్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు**

**- విహెచ్ హనుమంతరావు,ఖైరతాబాద్ అధ్యక్షుడు,అంబర్పేట్ నియోజకవర్గం ఇంచార్జ్ రోహిన్ రెడ్డి ....**



**అంబర్ పేట్, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అంబర్పేట నియోజకవర్గం లో బాగ్ అంబర్పేట్, నల్లకుంట, బర్కత్ పుర ప్రాంతాల్లో 4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ హనుమంతరావు, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంబర్పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్పేట ఇంచార్జ్ రోహిన్ రెడ్డి ప్రతిపాదనలతో అంబర్పేట నియోజకవర్గం సంబంధించి దాదాపు 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామని వీలైనంత తొందరలో పని పూర్తి చేయాలని అధికారులకు భవిష్యత్తులో నియోజకవర్గానికి సంబంధించి ఏ సమస్య ఉన్న పెద్దల ద్వారా తెలుసుకొని పరిష్కరింప చేస్తా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకు పోతుంది అనీ మహిళలకు ఉచిత బస్సు , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 కి గ్యాస్, కొత్త రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ , మహిళలకు వడ్డీ లేని రుణాలు, 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అని నిత్యం నగర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అనీ రాష్ట్రంలో బి.అర్.ఎస్.10 సంవత్సరాల పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగింది అనీ ఒక సంవత్సర కాలంలో పాత ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం ప్రజల ఆకాంక్షల కనుగుణంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతూ అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నాం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం పక్షాన రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం అనీ బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు, వరదలు వచ్చినప్పుడు సహకరించలేదు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు సహకరించడం లేదు అనీ మనం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారు అనీ కిషన్ రెడ్డి ని కోరుతున్నాం ఫెడరల్ సిస్టం లో ప్రభుత్వాలను గత పది సంవత్సరాలు అడగలేదని తప్పించుకున్నారు. మా ముఖ్యమంత్రి మంత్రులు మేము అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం

**రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులు ఇవ్వాల్సిందే**

బరాబర్ అడుగుతా రాష్ట్రానికి అన్యాయం చేస్తే పరిస్థితి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పి కొడతం అనీ ఈ దేశంలో ప్రజాస్వానిక విధానం ద్వారా తెలంగాణకు సరైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అడ్డుపడుతున్న వారు తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా అభివృద్ధికి సహకరించాలని మంత్రులుగా కోరుతున్నాం అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శంభుల ఉషశ్రీ,, జమీర్ భాయ్, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటమ అనిల్ కుమార్, రావుల సుధాకర్, చెంగలి సుధాకర్, సందీప్ గౌడ్, కోట్ల కిరణ్ కుమార్, రాజ్ కిరణ్, మహేందర్, మహేష్ గౌడ్, బస్తీ పెద్దలు సుహాసిన్ రెడ్డి, నాంపల్లి జైహింద్, బాబు, సునీల్ వీర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10,950 గ్రామాలకు క్షేత్రస్థాయి అధికారుల నియామానికి గ్రీన్‌సిగ్నల్

**-కొత్త డివిజన్లు, మండలాలకు 217 పోస్టుల మంజూరు**

**-33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు సైతం క్యాబినేట్ ఆమోదం**

**-హర్షం వ్యక్తం చేసిన రెవెన్యూ ఉద్యోగ సంఘాలు డీసీఏ, టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ...**

**హైదరాబాద్, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రెవెన్యూ శాఖ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం చెప్పినట్టుగానే రాష్ట్రంలోని ప్రతి గ్రామానికొక క్షేత్రస్థాయిలో అధికారి ఉండేలా క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇదే కాకుండా కొత్తగా ఏర్పడిన డివిజన్లు, మండలాలకు సైతం కొత్తగా పోస్టులను మంజూరు చేసింది. వీటితో పాటు సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులకు సైతం ఆమోద ముద్ర వేసింది. రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం పట్ల డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ (డీసీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం హర్షం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలోని 10,950 గ్రామాలకు క్షేత్రస్థాయి అధికారుల నియమానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం, కొత్త డివిజన్లు, మండలాలకు 217 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు సైతం క్యాబినేట్ ఆమోదం తెలుపడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, ఇతర మంత్రులకు, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో రెవెన్యూ శాఖ బలోపేతంతో పాటు క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు రైతులకు, ప్రజలకు మరింత చేరువ అవుతాయన్నారు. దూరాభారం తగ్గుతుందన్నారు. సేవలు వేగంగా అందుతాయన్నారు.

# వెల్దండలో బీజేపీ విజయోత్సవ ర్యాలీ



**వెల్దండ, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల ఘన విజయం సాధించిన సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధించడంతో కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యెన్న 0 శేఖర్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాసచారి, వెల్దండ మండల బీజేపీ అధ్యక్షుడు యాదగిరి, సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శశిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీశైలం ముదిరాజ్, యాదయ్య, విష్ణు గౌడ్, విష్ణు సాగర్, దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, రాజు, విక్రమ్, నరసింహ, గణేష్ కుమార్, సుధా కుమార్, అనిల్, సైదులు, పెద్దయ్య, కొండల్, వెంకటేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ విజయోత్సవం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రానున్న ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బీజేపీ విజయాన్ని ప్రతిబింబిస్తూ, కార్యకర్తల ఉత్సాహాన్ని మరింత పెంచింది.

# గంప ప్రవీణ్ హత్య ఎంతో దారుణం బాధాకరం

**రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ తీవ్ర దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు**



**షాద్ నగర్, మార్చి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల కేంద్రానికి చెందిన తెలుగు విద్యార్థి గంప ప్రవీణ్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లడం జరిగింది అక్కడ దుండగులు ప్రవీణ్ ను గన్ తో కాల్చి చంపడం ఎంత కిరాతకమైన చర్య అని అభివర్ణించారు కేశంపేట్ లోని వారి గృహంకు వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్తా ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది పరామర్శించిన వారిలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్,సామాజికవేత్త నీల రవీందర్,ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ,సోమ రాఘవేందర్ ,మరిపెద్ది శ్రీనివాస్ తదితరులు పరామర్శించడం జరిగింది

# బీఆర్ఎస్ ఇప్పటికైనా ప్రజల కోసం పని చెయ్యాలి

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు దుర్గాప్రసాద్**

**హైదరాబాద్, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లూరి దుర్గాప్రసాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మళ్లీ తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయాలు చేయాలని ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు గోదావరి నీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యలు తప్పుడు సమాచారం కలిగినవని పేర్కొన్నారు. గోదావరిలో 1000 టీఎంసీలకుపైగా నీళ్లు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, ఆ నీటిని తెలంగాణలో పూర్తిగా వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారని దుర్గాప్రసాద్ తెలిపారు. విభజన చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం నీటి కేటాయింపులు మళ్లీ సమీక్షించాల్సి ఉందని, ఈ అంశంపై అఖిలపక్ష పోరాటం అవసరమని అభిప్రాయపడ్డారు. కృష్ణా నీటి కేటాయింపులపై అపెక్స్ కమిటీలో తెలంగాణకు 299 టీఎంసీల కన్నా ఎక్కువ నీరు రావాల్సి ఉందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో ఈ సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని, కానీ ప్రజలు ఈ ప్రయత్నాలను గుర్తించి తిరస్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ రాజకీయాలను పక్కన పెట్టి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. నీటి సమస్యలపై రాజకీయాలు చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంపై బీఆర్ఎస్ పోరాటం చేయాలని దుర్గాప్రసాద్ సూచించారు. ఈ సమావేశం తెలంగాణలో నీటి సమస్యలపై చర్చకు దారితీస్తూ, రాజకీయ నాయకుల మధ్య వివాదాస్పద వ్యాఖ్యలపై దృష్టి సారించింది.



# కల్వకుర్తి మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిదారులపై కఠిన చర్యలు






**కల్వకుర్తి, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను చెల్లించని ఫంక్షన్ హాల్స్, కమర్షియల్ భవనాలు, షాపింగ్ కాంప్లెక్సులపై పురపాలక సంఘం కఠిన చర్యలు చేపట్టింది. బకాయిలు చెల్లించని భవనాలకు తాళాలు వేయడం, భవనాల ముందు దండోరా వేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేపల్లి రోడ్‌లో మహమ్మద్ ఉనీసా బేగం ఇంటి ముందు దండోరా వేయగా, కుమారస్వామి షాపు ఆస్తిపరులు బకాయిలు చెల్లించడంతో తాళం తొలగించారు. అలాగే, దేవరకొండ రోడ్‌లో జై మాత హార్డ్వేర్ షాప్, హైదరాబాద్ రోడ్‌లో వారాహి హోటల్ పక్కన ఉన్న టైల్స్, గ్రానైట్ షాపులకు తాళాలు వేయడం జరిగింది. పురపాలక సంఘం కమిషనర్ ప్రకారం, ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని వారిపై తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బకాయిలు చెల్లించకపోతే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయడం, భవనాలను సీజ్ చేయడం, మంచినీటి కనెక్షన్లు తొలగించడం వంటి చర్యలు చేపడతామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించేందుకు ప్రజలు తమ ఆస్తి పన్నులు చెల్లించాలని, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సులు పొందాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ చర్యలు పట్టణ అభివృద్ధి కోసం కీలకమని పేర్కొన్నారు.

# జేనిగే కొమురయ్య కాలనీలో నీటి సమస్య

**– బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి**




**బడంగ్పేట్, మార్చి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
– బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ జనగే కొమురయ్య కాలనీలో గత ఆరు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. కాలనీలో తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ డిపార్ట్మెంట్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కాలనీవాసులు ఆరోపించారు. పైగా, సమస్య తమ పరిధిలోకి రాదని, మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు సమాధానం ఇచ్చినట్లు తెలిపారు.
నీటి సరఫరా లేకుండా బిల్లులు జారీ కాలనీలో నీటి సరఫరా అందించకుండానే ఒక్కో ఇంటికి 17 వేల రూపాయల చొప్పున బిల్లులు జారీ చేయడం ప్రజలను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. తగిన నీటి వసతి లేకుండా బిల్లుల భారంతో ప్రజలను వేధించడం అన్యాయమని రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సరస్వతి, సమస్యను గమనించి రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే రామకృష్ణారెడ్డి స్పందిస్తూ, "రెండు రోజులు కాదు, వారం రోజులు సమయం తీసుకోండి. కానీ ఈ సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ప్రజల డిమాండ్లు నీటి సరఫరా చేయకుండా జారీ చేసిన బిల్లులను వెంటనే రద్దు చేయాలి. కాలనీవాసులకు తక్షణమే తాగునీటి సరఫరా కల్పించాలి. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని, ఇలాంటి అన్యాయ నిర్ణయాలు మళ్లీ జరగకుండా చూడాలి. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని బడంగ్పేట్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలి

**–మహిళలు తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించాలి**
**–జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి,మార్చి 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి, క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని నరసింగాయ్ పల్లి లో ఉన్న ఎం సి హెచ్ లో మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.డయాబెటిస్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, విటమిన్ డి 3, విటమిన్ బి12, థైరాయిడ్ వంటి వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా




పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ పరీక్షలను మహిళా ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకుని తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలాన్నారు.ప్రస్తుతం మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అనేది ప్రధాన సమస్యగా మారిందని, దీన్ని ముందుగానే గుర్తించడం ద్వారానే అరికట్టడం సాధ్యమని చెప్పారు.క్యాన్సర్ మహమ్మారిని స్క్రీనింగ్ ద్వారా ముందుగానే గుర్తించినట్లయితే ప్రాణానికి ముప్పు లేకుండా కాపాడుకోవచ్చని చెప్పారు.స్క్రీనింగ్ ద్వారా ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే జీవనశైలిలో మార్పులు చేపట్టి, లేదా చికిత్స తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు అని చెప్పారు.కాబట్టి ఈ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ప్రస్తుతం జిల్లాలో పిహెచ్సి ల స్థాయిలోనే మంచి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు.జిల్లాలోని ఎన్ ఆర్ సి సెంటర్ ద్వారా 400 మంది సామ్, మామ్ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచినట్లు చెప్పారు.ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో పరీక్షలు చేయించుకునేందుకు అంగన్వాడీ టీచర్లు, ఏపీఎంలు, సీసీలు, స్వయం సహాయక మహిళా బృందాలకు చెందిన మహిళలు తదితరులు హాజరయ్యారు.బి

**-క్రిటికల్ కేర్ యూనిట్ పరిశీలన**

నర్సింగాయపల్లి ఎం సి హెచ్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. వేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం ఆలస్యం చేయవద్దని చెప్పారు.మార్చి చివరిలోపు పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిజిఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఎం సి డి ప్రోగ్రాం అధికారి రామచందర్, ఇతర వైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జానారెడ్డితో సిఎం రేవంత్ భేటీ

**–తాజా రాజకీయాలపై ఇరు నేతల చర్చ**



**హైదరాబాద్, మార్చి 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తాజా రాజకీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది. అలాగే ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించివుంటారని అనుకుంటున్నారు.


# తాగునీటిని ఇతర అవసరాలకు వాడితే జరిమానా



**సిద్దిపేట,మార్చి 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరి శంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోరు సరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ప్రేమను నిరాకరించడంతో చొప్పదండిలో ప్రేమికుల ఆత్మహత్య





**కరీంనగర్ మార్చి 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నగరంలోని చొప్పదండి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం..చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన నాంపెల్లి అలేఖ్య (22) గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. దగ్గరి బంధువులు కూడా అయిన వీరు అలేఖ్య తల్లి దండ్రులకు తమ ప్రేమ విషయాన్ని తెలిపారు. అయితే అలేఖ్య తల్లిదండ్రులు కొంత కాలం క్రితం అరుణ్ ఇంటికి వెళ్లి మీ అబ్బాయికి మా అమ్మాయిని ఇస్తామని ఆయన తల్లి దండ్రులను అడిగారు. అరుణ్ తల్లిదండ్రులు ఇప్పుడే పెండ్లి చేయమని చెప్పారు. అప్పటి నుంచి ఈ రెండు కుటుంబాలు కాస్త దూరంగా ఉంటున్నాయి. ఈ మధ్య అలేఖ్యకు వేరే సంబంధం చూసి పెండ్లి నిశ్చయం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్రేమికులు మనస్థాపానికి గురయ్యారు. బుధవారం కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని భూపాలపట్నం నుంచి అలేఖ్య కరీంనగర్‌కు వచ్చి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అరుణ్ వద్దకు వెళ్లింది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి స్థానిక వావిలాలపల్లిలో అరుణ్ అద్దె గదికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కరీంనగర్ త్రీ టౌన్ సీఐ తెలిపారు. అరుణ్ తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.